శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

- డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, జూలై 18 (నమస్తే తెలంగాణ) : సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కల్పించేలా నిషేధిత ఆయుధాలు పట్టుకొని వీడియోలు, ఫొటోలు రీల్ చేసే వారిపై చర్యలు తప్పవని సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆయుధాలు, వాహనాలపై విన్యాసాలతో కొంతమంది యువకులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆయుధాలు పట్టుకుని విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్న వారిని ఉపేక్షించబోమన్నారు. సోషల్ మీడియాలో ఇతరుల పట్ల అసభ్యకరమైన పోస్టులు పెట్టినా, మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారితోపాటు అడ్మిన్లపైనా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో తొటిచెర్ల సాయి వర్ధన్ తల్వార్‌తో విన్యాసాలు చేస్తూ సోషల్ మీడియాలో పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. అతడిపై కేసు నమోదు చేసి, ద్విచక్ర వాహనం, కత్తి స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

దుకాణాల్లో తనిఖీలు

ముస్తాబాద్, జూలై 18 : మండలంలోని కొంత మంది అనుమతుల్లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే సమాచారం మేరకు గురువారం అధికారులు వ్యాపార దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. తనిఖీ అధికారులు వస్తున్నారనే సమాచారంతో మండల కేంద్రంలోని కొన్ని వ్యాపార వాణిజ్య సంస్థలు మూసి ఉంచారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) లైసెన్స్‌లేని వ్యాపారుల ను గుర్తించి ఉచితంగా లైసెన్స్ పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని తనిఖీ అధికారులు వ్యాపారులకు సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ లకావత్ సంధ్యా, S/o పులేసింగ్, R/o. గోవిందరావుపేట తండా H/o లచ్చపేట తాండ గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన RCC బిల్డింగ్ H.No. 7-97, మరియు దీని యొక్క ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం: 263.66, దీని యొక్క సర్వేనెంబరు 11/B, గోవిందరావుపేట తాండ, H/o లచ్చపేట తాండ గ్రామం, కోనరావుపేట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 18-07-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధర్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-AII

CHANGE OF DATE OF BIRTH

★I, YELLALA BHARATHI MOTHER of No. 16122727H, Rank: NK, Name: YELLALA KIRAN KUMAR, R/o. H.No.4-64/6/3, Village: Porandla, Mandal: Thimmapur, Dist: Karimnagar, State: Telangana, Pin:505469, My Correct Date of Birth is 01/01/1974 but not 08/06/1974 vide affidavit dated 18/07/2024, Henceforth My Date of Birth is 01/01/1974 for all Purposes.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జాటోతు హుస్సేన్

అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేయాలి

- సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్
- అధికారులతో సమీక్షా సమావేశం

రాజన్న సిరిసిల్ల, జూలై 18 (నమస్తే తెలంగాణ) : గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టాభూములు అర్హత గల లబ్ధిదారుల సర్వేను పకడ్బందీగా నిర్వహించి పంపిణీ చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాల్లో గ్రామీణ పథకం కింద సీసీరోడ్ల నిర్మాణం చేపట్టాలని, ఉపాధికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. గురువారం ఆయన జిల్లాలో పర్యటించారు. రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో అధికారుల పనితీరు కీలకమన్నారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని సూచించారు. గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్య, వైద్యం, సంక్షేమ రంగాల్లో గిరిజనులకు అందిస్తున్న సదుపాయాల వివరాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిరిజనుల సంక్షేమం కోసం ఎస్టీ కమిషన్ ప్రత్యేక కృషి చేస్తున్నదని తెలిపారు. గిరిజనులకు ఇబ్బంది కలిగితే ఎంతటి వారినైనా శిక్షించే అధికారం కమిషన్‌కు ఉందని చెప్పారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు గ్రామ, మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇక నుంచి ప్రతి మూడు నెలలకోసారి కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా పర్యటిస్తూ గిరిజనులు ఆర్థిక పురోగతి సాధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, గిరిజన శాఖాధికారి జనార్దన్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేశ్, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కమిషన్ సభ్యుడికి స్వామివారి ప్రసాదాన్ని అందజేస్తున్న ఈవో

రాజన్న ఆలయంలో పూజలు

వేములవాడ టౌన్, జూలై 18 : వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారిని గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేని కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వారికి స్వామి వారి శేషవస్త్రం కప్పి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తహసీల్దార్ మహేశ్, టౌన్ సీఐ వీరప్రసాద్, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, నటరాజ్, ఈవో సీసీ ఎడ్ల శివసాయి తదితరులున్నారు.

28 నుంచి చండీ మహాయాగం

సిరిసిల్లలోని పద్మశాలీ సంఘం కార్యాలయంలో శ్రీచండీ మహాయాగం ప్రచార పత్రాలను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, జూలై 18: సిరిసిల్ల పద్మశాలీ సంఘం, శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో సంయుక్తంగా శ్రీ చండీ మహాయాగం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ తెలిపారు. ఈ మేరకు ఆయా కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చండీ మహాయాగం ప్రచార పత్రాలను గురువారం జిల్లా కేంద్రంలోని పట్టణ పద్మశాలీ సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా పూర్తి కావాలని, సిరిసిల్లలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నివారణ కోసం లోక కల్యాణార్థమై యాగం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మార్కండేయ ఆలయంలో యాగం జరుగుతుందన్నారు. పట్టణ ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, సంగీతం శ్రీనివాస్, గుండ్లపల్లి శ్రీనివాస్, గుండ్లపల్లి పూర్ణచందర్, బొల్లి రామ్మోహన్, గాజుల నారాయణ, మోర రవి, గాజుల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

పార్కులతో ఆహ్లాదం

మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

ఎంపీడీవో కార్యాలయాల సముదాయంలో నిర్మిస్తున్న పార్కును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్ మహేశ్

వేములవాడ, జూలై 18: పార్కులు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. వీటీడీఏ నిధులతో వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పనులను ఆమె గురువారం పరిశీలించి మాట్లాడారు. పట్టణంలోని మూల వాగు ఒడ్డున, మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పార్కులు ఏర్పాటు చేయాలని గతంలో పనిచేసిన కలెక్టర్ అనురాగ్ జయంతిని కోరామని తెలిపారు. ఇందులో భాగంగానే మూల వాగు ఒడ్డున పూర్తికాగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో 90శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని పార్క్ పట్టణ ప్రజలకు ఎంతగానో ఆహ్లాదాన్ని కూడా పంచుతుందని ఆమె తెలిపారు. ఆమె వెంట కమిషనర్ అన్వేశ్, కౌన్సిలర్ మహేశ్, నాయకులు రామతీర్థపు రాజు, కొండ కనకయ్య, నీలం శేఖర్‌లున్నారు.

అర్హులందరికీ రుణమాఫీ అందేలా పకడ్బందీ చర్యలు

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, జూలై 18 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రుణమాఫీ పథకం జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకూ వర్తించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గురువారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైతు రుణమా ఫీ పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఉన్న రైతు రుణాల వివరాలు బ్యాంకుల వారీగా, వ్యవసాయ సహకార సంఘాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మొదటి విడుత కింద మన జిల్లాలో లక్ష రూపాయల్లోపు రుణం తీసుకున్న 23 వేల 986 మంది రైతుల రుణాల సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుందని, సంబంధిత రైతులకు రైతు రుణమాఫీ సొమ్ము చేరేలా బ్యాంకులు వ్యవసాయాధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ఎల్‌డీఎం మల్లికార్జున్, డీఏవో భాస్కర్, యూబీఐ ఏజీఎం సురేశ్, యూబీపై చీఫ్ మేనేజర్ ప్రేమ్‌కుమార్, ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రామచంద్రుడు, కేడీసీసీ డీజీఎం రోహిణి, టీజీఎం ఆర్‌వో రవి, బ్యాంకర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిరోధానికి నడుం బిగించాలి

- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, డీఎస్పీ ఉపేందర్, సీఐ వీరప్రసాద్, ప్రిన్సిపాల్ రాజగోపాల్

వేములవాడ, జూలై 18: మత్తు పదార్థాలను దరిచేరనివ్వకుండా, ప్రతి విద్యార్థి నడుం బిగించాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి సూచించారు. గురువారం వేములవాడ పరిధిలోని శ్రీ కన్వెన్షన్ హాల్లో జరిగిన మాదక ద్రవ్యాల నిరోధం, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఆమె హాజరై మాట్లాడుతూ, యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అందివస్తున్న అవకాశాలతో విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. మత్తు పదార్థాల అలవాటుతో నేరాలకు పాల్పడే అవకాశం ఉండడమే కాకుండా జీవితం కూడా నాశనం అవుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల సమాచారం ఏదైనా ఉంటే 100, 8712656392 నంబర్‌కు సమాచారమివ్వాలని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తున్నదన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో యాంటీ డ్రగ్ క్లబ్ ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని పాఠశాలలు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు, విద్యార్థినులపై వేధింపులు వస్తే అధైర్యపడకుండా జిల్లా షీ టీంకు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు. సమావేశంలో నార్కొటిక్ డీఎస్పీ ఉపేందర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్, సీఐ వీరప్రసాద్, ఎస్ఐ అంజయ్య, షీ టీం ఏఎస్ఐ ప్రమీల, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన సమావేశానికి హాజరైన మహిళలు, యువకులు

ఘనంగా మొహర్రం

సిరిసిల్ల రూరల్ : దేశాయిపల్లెలో మొహర్రం వేడుకల్లో నేతలు

సిరిసిల్ల రూరల్, జూలై 18: తంగళ్లపల్లి మండల కేంద్రంతోపాటు దేశాయిపల్లె, బద్దెనపల్లి, జిల్లెల్ల, సారంపల్లి తదితర గ్రామాల్లో మొహర్రంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పీరీలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎండీ సంసేర్, ఎండీ హమీద్, ఉస్మాన్, హైదర్, ఇమాం తదతరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్, జూలై 18 : మండలంలోని గూడూరులో నిర్వహించిన మొహర్రం వేడుకల్లో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వంగూరి దిలీప్, బీఆర్ఎస్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

తప్పించుకోవడానికే అఖిల్ ఆత్మహత్యాయత్నం

- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వర్లు

చందుర్తి, జూలై 19 : తిమ్మాపూర్ గ్రామానికి తోట అఖిల్ పోలీసులను భయభ్రాంతులకు గురి చేసి తప్పించుకునేందుకే ఆత్మహత్యాయత్నం చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం చందుర్తి సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జనవరి 31వ తేదీ 2024 సంవత్సరంలో అఖిల్ గంజాయితో పట్టుబడ్డాడన్నారు. విచారించగా అమీర్, కాల్వ వెంకటేశ్, పండుగ అభి, రవి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేశామని తెలిపాడన్నారు. ఆ నలుగురిని విచారించగా వారం దరికీ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట అఖిల్ గంజాయిని సప్లై చేసేవాడని తెలిసింది. దీంతో అఖిల్‌ను బుధవారం చందుర్తి పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన అనంతరం వేములవాడ రూరల్ పోలీసు వారికి అప్పగించగా వారు తీసుకువెళ్లే క్రమంలో అతడి అన్న రాకేశ్ ద్వారా ఒక పథకం ప్రకారం భయభ్రాంతులు గురిచేయాలనే దురాలోచనతో బ్లేడు తెప్పించుకున్నాడన్నారు. తన శరీరంపైన గాయాలు ఏర్పరచుకునే క్రమంలో సిబ్బంది వెంటనే అడ్డుకుని అతనికి చికిత్స అందించారన్నారు. అనంతరం అఖిల్‌ను వేములవాడ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారన్నారు. ఈ సంఘటన కేవలం అరెస్టును తప్పించుకోవడానికి ఆడిన పథకమన్నారు. చట్ట ప్రకారం పోలీసు విధులకు ఆటంకం కలిగిస్తే ఊరుకునేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అఖిల్ గంజాయి, మద్యానికి బానిసై జల్సాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడున్నాడన్నారు. అరెస్ట్ చేసే సమయంలో పోలీసుల విధులకు ఆటంకం కల్గించడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

డివైడర్‌కు బైక్ ఢీకొని యువకుడి మృతి

బాలు (ఫైల్)

ఎల్లారెడ్డిపేట, జూలై 18: డివైడర్‌ను బైక్ ఢీకొనడంతో యువకుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బొప్పాపూర్‌కు చెందిన వేముల బాలు (35) గురువారం గొల్లపల్లి నుంచి ఎల్లారెడ్డిపేట వైపు వెళ్తుండగా కామారెడ్డి-కరీంనగర్ ప్రధాన రహదారిలో గొల్లపల్లి శివారులో డివైడర్‌కు ఢీకొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుకు భార్య సంధ్య, ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

కంటి సమస్యలపై నిర్లక్ష్యం చేయొద్దు

- డా.వైరాగ్యం రాజలింగం
- 1,307 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు



కొదురుపాక కంటి దవాఖానలో కంటి ఆపరేషన్ చేసుకున్న వారితో డాక్టర్ అనూషరెడ్డి

బోయినపల్లి, జూలై 18: కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని కొదురుపాక బీసీఎం కంటి దవాఖాన వ్యవస్థాపకుడు ప్రముఖ కంటి వైద్య నిపుణుడు డా.వైరాగ్యం రాజలింగం-రీటబహదూర్‌షా దంపతులు సూచించారు. కొదురుపాక బీసీఎం కంటి దవాఖానలో గురువారం 39 మందికి కంటి ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొదురుపాకలో బీసీఎం కంటి దవాఖానలో ఇప్పటివరకు 1,307 మందికి ఉచిత కంటి ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. కన్సల్టేషన్ చార్జి కూడా రూ.50 నామినల్ చార్జి తీసుకుని పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. బీసీఎం కంటి దవాఖాన సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ కంటి వైద్యులు బిల్ల అనూషరెడ్డి, మేనేజర్ ధారవేణి తిరుపతి, కౌన్సిలర్ పయ్యావులు రాజు, సిబ్బంది సీహెచ్ అన్వేశ్, చంద్రయ్య, చిట్యాల రాజ్‌కుమార్‌లున్నారు.

అనారోగ్యంతో ఆటోడ్రైవర్ మృతి

రాము(ఫైల్)

కోనరావుపేట, జూలై 18: మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన తుమ్మల రాము (33) పచ్చకామెర్లతో బాధపడుతూ అనారోగ్యానికి గురై మృతి చెందాడు. రాము కొన్ని సంవత్సరాలుగా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో కొన్ని నెలల క్రితం నుంచి పచ్చకామెర్లతో బాధపడుతుండగా ఇటీవల కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాముకు భార్య లత, కుమారులు వివేక్, శ్రీహర్ష ఉన్నారు. బాధిత నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'రుణమాఫీ' సంబురాలు

కోనరావుపేట : నిజామాబాద్ రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ఇల్లంతకుంట : రేపాక రైతు వేదిక వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, రైతులు

రాజన్న సిరిసిల్ల, జూలై 18 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో రైతు రుణమాఫీపై గురువారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. రైతులతో కలిసి స్వీట్లు పంపిణీ చేసి, పటాకులు కాల్చారు. బైక్ ర్యాలీలు తీసి, సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామంలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబురాల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి వీక్షించారు. అలాగే, అన్ని మండలాల్లోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులు వీక్షించారు. కార్యక్రమాల్లో వివిధ గ్రామాల రైతులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీకి కొర్రీలు ఎందుకు?

తిమ్మాపూర్ రూరల్,జూలై 18: రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ అని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత కొర్రీలు ఎందుకు పెడుతున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరితో రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పా రు. మండలంలోని పర్లపల్లిలో నిర్వహించిన పార్టీ కౌన్సిల్ మీటింగ్‌కు మర్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలో ర్యాలీగా వె ళ్లి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు దాటినా ఆరు గ్యారెంటీల అమ ల్లో విఫలమైందని మండిపడ్డారు. రై తులకు మేలు చేసే విషయంలో చిత్తశుద్ధి ఉంటే షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలు అమలు చేసేదా కా సీపీఐ పోరాటం ఆగదని హెచ్చరించా రు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ స భ్యులు పొనగంటి కేదారి, మండల కార్యద ర్శి బోయిని తిరుపతి, సహాయ కార్యద ర్శు లు పిట్టల శ్రీనివాస్, సూర మల్లేశం, జిల్లా కార్యవర్గ సభ్యులు బొయిని అశోక్ ఉన్నారు.

సేంద్రియ ఉత్పత్తులతో జీవన ప్రమాణాల మెరుగు

కలెక్టరేట్, జూలై 18 : సేంద్రీయ ఉత్పత్తుల వినియోగంతో మానవ జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, సీనియర్ సిటిజన్స్ ఫో రం జిల్లా అధ్యక్షుడు సముద్రాల జనార్దన్‌రా వు అన్నారు. గ్రామభారతి ఆధ్వర్యంలో గు రు వారంజడ్పీ క్వార్టర్స్‌లో గల వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో నిర్వహించిన సేం ద్రియ ఉత్పాదకాలతో పండే పంటల వినియోగంపై అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులచ్చే సేంద్రియ ఉత్పాదకాలను తమ ఇళ్లలో లోని పెరటి తోటలు, ఇతర పంటలకు కూడా వినియోగించుకోవచ్చన్నారు. ఈ అవగాహన సదస్సులో సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి, ఉప్పల లక్ష్మయ్య, ఎలదాసరి లింగయ్య, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి

వేములవాడ, జూలై 18: కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సూచించారు. జిల్లా బీజేపీ పదాధికారుల సమావేశం భీమేశ్వర గార్డెన్‌లో గురువారం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నా ప్రజాపాలన గాలికి వదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మీద కంటే ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చేందుకే సమయాన్ని ఎక్కువ గడుపుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్‌రావు, నాయకులు అల్లాడి రమేశ్, మట్ట వెంకటరమణారెడ్డి, రేగుల మల్లికార్జున్, కోలె కిష్టస్వామి, రెడ్డబోయిన గోపి ఉన్నారు.